దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలి

- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్
- వాడవాడలా జెండా పండుగ

పులివెందుల టౌన్/రూరల్ : దేశభక్తి స్ఫూర్తి, క్రమశిక్షణ, అంకిత భావంతో బాగా చదువుకుని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా జెండా పండుగను నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయ ఆవరణం, పాత ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ జెండాకు సెల్యూట్ చేసి జాతీయ గీతం ఆలపించారు. అంతకముందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటేశులు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో అర్బన్ సీఐ రాజు, హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగల శైలజ, ఫుడ్ అండ్ సైన్స్ కళాశాలలో అసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్, లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ అమల్‌రాజ్, వెంకటప్ప ఇంగ్లీషు మీడియం పాఠశాల, విజేత మానసిక వికలాంగుల పాఠశాలల్లో ప్రిన్సిపాల్ విజయభాస్కర్‌రెడ్డి, సరస్వతి విద్యా మందిరంలో శ్రీ స్వరూపానందగిరిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

- పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం దేశ సరిహద్దులలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన విశ్రాంత సైనికులు శివశంకర్‌రెడ్డి, పరమేశ్వర రెడ్డి, రాజా, శంకరనారాయణ, ప్రతాప్‌రెడ్డిలను వారు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, మార్కెట్ యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ వసుంధర జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


పులివెందుల టౌన్ : పాత ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల : దేశ భక్తి స్ఫూర్తితో క్రమశిక్షణ, అంకిత భావంతో బాగా చదువుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ఇస్లాంపురంలో ఉన్న జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజుల్లా, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీదేవి, లలిత, హుస్సేన్‌బీ, పి.సనావుల్లా, ప్రహ్లాదా, యూనస్, లతీఫ్, ఇక్బాల్, ఫిర్దోస్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొండూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ హనుమంతు, బీసీ హాస్టల్‌లో వార్డెన్ ఫరూక్, పీహెచ్‌సీలో డాక్టర్ రేష్మా, అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిటైర్డ్ వీర జవాన్లను సత్కరించారు. అలాగే పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ ధనుంజయుడు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, నల్లచెరువుపల్లె సొసైటీ వద్ద సింగిల్ విండో అధ్యక్షుడు పేరం గంగిరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, పంచాయతీ కార్యాలయం, జెడ్పీ బాలుర, బాలికల, ఉర్దూ పాఠశాలలు, మదర్సా స్కూలు, శ్రీచైతన్య, ఉషాకిరణ్, తేజ, వికాస్, నారాయణ ఉన్నత పాఠశాలల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ కె.సంధ్యారాణి జాతీయ జెండాను ఎగువరేసి వందనం చేశారు.


వేముల : విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ

- వేంపల్లె పట్టణంలోని పాత గండి రోడ్డు సమీపంలో ఉన్న నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో స్వాతంత్య్ర సంబరాలు అంబరాన్ని అంటాయి. 250 అడుగుల పొడవున్న జాతీయ జెండాను తీసుకువెళ్తూ ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ అరుణ, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తిలు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ బాష, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రోషన్, పీహెచ్‌సీ కేంద్రాలు, సచివాలయాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. శ్రీవివేకానంద పాఠశాలలో సింహాద్రిపురం మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ రామ్మోహన్, పాఠశాల కమిటీ మెంబర్ సురేష్, వార్డు మెంబర్స్, ఎంపీటీసీ జాఫర్, పంచాయతీ కార్యదర్శి హరి కిశోర్, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్‌వలి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


లింగాల : మహిళా పోలీసు కృష్ణవేణిని సత్కరిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ, ఎంపీటీసీలు

లింగాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పీహెచ్‌సీ, పోలీస్ స్టేషన్, పంచాయతీ, వెలుగు, వెటర్నరీ తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలు, సచివాలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇన్‌చార్జి ఎంపీపీ రమాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మండలంలోని వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన వారికి ఎంపీడీఓ శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమెంటోలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ త్రిభువన్‌రెడ్డి, ఎస్‌ఐ హృషికేశవరెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, జూల్ బాకర్, ఎంపీటీసీలు, పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఏలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చక్రాయపేట : మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మాధవీబాలకృష్ణ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై వినోద్ కుమార్‌లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా వందనం చేశారు.


పులివెందుల రూరల్ : జాతీయ జెండాను ఆవిష్కస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి


వేంపల్లె : జెండాకు వందనం చేస్తున్న మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి


సింహాద్రిపురం : జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ అరుణ, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి


చక్రాయపేట : జెండాకు వందనం చేస్తున్న ఎస్‌ఐ వినోద్‌కుమార్

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం


కమలాపురం : శాంతి కపోతాన్ని ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్ లావణ్య


వల్లూరు : జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, మాజీ జెడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి


వీరపునాయునిపల్లె: జెండాకు వందనం చేస్తున్న మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి


కమలాపురం : వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ నరేన్‌రెడ్డి

కమలాపురం : ఎందరో మహనీయుల త్యాగఫలితంతోనే స్వాతంత్య్రం లభించిందని మెజిస్ట్రేట్ లావణ్య తెలిపారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఆమె మంగళవారం మువ్వన్నెల జెండాను, అలాగే శాంతి కపోతాలను ఎగుర వేశారు. మంచి పనితీరు కనబరిచిన కోర్టు సిబ్బంది, పోలీస్, న్యాయవాదులకు మెమెంటోలతో సత్కరించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు, సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ మార్పురి మేరీ, వైస్ చైర్మన్లు సాదిక్, శ్రీనివాసరెడ్డి జెండాను ఎగుర వేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భారతి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. మార్కెట్ యార్డులో చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, సీఎస్‌ఐ చర్చిలో పాస్టర్ భరత్ హెరాల్డ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చిన్న పెద్దయ్య, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ సరస్వతి జెండాను ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో జెండా ఎగుర వేశారు. ఆర్యవైశ్యులు ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య యువకుడు కళ్యాణ్ దాదాపు 300 స్కూటర్లకు జాతీయ జెండా స్టిక్కర్లను అతికించి తన దేశభక్తిని చాటుకున్నాడు. వేదాస్, వెన్నెల పాఠశాలల్లో జాతీయ నాయకుల వేషధారణలో వచ్చిన చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, సుధా కొండారెడ్డి, దేవదానం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ కార్యాలయంలో ఎగరని జెండా

కమలాపురం ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయంలో జెండాను ఎగుర వేయలేదు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కార్యాలయంలో జాతీయ జెండా రెపరెప లాడింది. కానీ సాంఘిక సంక్షేమ కార్యాలయ అధికారులు మాత్రం జెండా ఎగురవేయడం మరచిపోయారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వల్లూరు : ఎంపీడీవో, ఎంఈవో, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, స్త్రీ శక్తి భవనం వద్ద మాజీ జెడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య జాతీయ జండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా లింగాయపల్లె చెరువు వద్ద జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జుబేద, ఎంపీటీసీలు గంగయ్య, రామ క్రిష్ణారెడ్డి, వల్లూరు సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, ఏవో సాయి జ్యోతి, ఎంఈవోలు లిల్లెమ్మ, విజయ్ రెడ్డి, ఏపీఎం శైలజ, ఆయుర్వేద వైద్యులు రామ మూర్తి నాయక్, వైఎస్ఆర్ సీపీ నేతలు బాలిరెడ్డి, మస్తాన్, అయవారురెడ్డి, ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : బుసిరెడ్డిపల్లె గ్రామం ఎలిమెంటరీ పాఠశాలలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి జెండాను ఎగుర వేశారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద రఘునాథరెడ్డి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై కుల్లాయప్ప జెండా వందనం చేశారు.

- మండలంలోని 22 పంచాయతీల్లో నిర్వహించిన నామట్టి–నా భూమి కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉపాధి హామీ నిధులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాలను వారు ప్రారంభించారు. అనంతరం దేశ సేవలో తమ వంతు పాలు పంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధి ఏపీఓ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

చెన్నూరు : చెన్నూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని రాచనాయపల్లెలో చెరువు గట్టు వద్ద సర్పంచ్ ఎస్.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాసులరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆలీఖాన్‌లు జెండా వందనం చేశారు. కొండపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రశేఖర్, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్ కేశవరెడ్డి, కొక్కరాయపల్లె ఎంపీయూపీ పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, ఎంపీటీసీలు సుబ్బారెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగిరెడ్డి, చంద్రశేఖర్, షాదిక్ ఆలీ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

- రైతులకు సేవ చేస్తున్న రామ్ సైడ్స్ క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓబుళంపల్లె ఎంపీయూపీ విద్యార్థులతో కలిసి స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతుల తోపాటు సర్టిఫికెట్లను కంపెనీ ఎండీ ఆర్.పద్మనాభన్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ప్రవీణ్, ఏరియా మేనేజర్ నరసింహారెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ ఖాజా హుస్సేన్, సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ సుబ్బరాయుడు, సేల్స్ ఆఫీసర్ రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శివరామిరెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ సునీల్ కుమార్‌రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాత, వెలుగు కార్యాలయంలో ఏపీఎం వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

ముద్దనూరు : 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబు, ఎస్‌ఐ చంద్రమోహన్, సిబ్బంది జెండా ఎగురవేశారు. ముద్దనూరు మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోనం సరళ, కార్యనిర్వహణాధికారి నరసింహులు జాతిపిత గాంధీజీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి తన సోదరి మారెడ్డి సువర్ణలక్ష్మి జ్ఞాపకార్థం పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన దీపికాబాయికి రూ.1500, ద్వితీయ స్థానం సాధించిన ఆస్మాకు రూ.1200, తృతీయ స్థానంలో నిలిచిన వనితకు రూ.1000 నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

కొండాపురం : కొండాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగ ప్రసాద్ జాతీయ జెడాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్లు, మండల తహసీల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయాలల్లో జెండా వందనం చేశారు.

సైనికుల సేవలకు వెలకట్టలేం


సైనిక ఉద్యోగులను సత్కరిస్తున్న రమణారెడ్డి

వేంపల్లె : దేశ రక్షణ కోసం అహో రాత్రులు సేవలందిస్తున్న సైనికుల సేవలకు వెలకట్టలేమని ఎస్‌ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో మాజీ సైనికులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ సైనికులు వెంకటసుబ్బయ్య, శివశంకర్, శివ, సాయిశంకర్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి, మాజీ సైనిక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్ : పట్టణంలోని శిల్పారామంలో మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్నాక్స్ అండ్ స్పోర్ట్స్ సహకారంతో యువరాజ డ్యాన్సింగ్ స్కూలు చిన్నారులు జానపద, శాస్త్రీయ, దేశభక్తి, సినీ గీతాలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శిల్పారామ ఏఓ సుధాకర్, శిల్పారామ సిబ్బంది, యువరాజా డ్యాన్స్ స్కూలు మాస్టర్ యువ కిశోర్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

కొండాపురం : పెంజిఅనంతపురం గ్రామ సమీపంలోని ఏటూరు ఎస్సీ కాలనీలో ఐదుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ యోగేంద్ర మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2710 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గాంధీ గ్రామస్వరాజ్యం కల జగన్‌తో సాకారం


జమ్మలమడుగు : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎర్రగుంట్ల: 120 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


పెద్దముడియం : గుండ్లకుంట గ్రామంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి


ఎర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

జమ్మలమడుగు : గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన జెండా వందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్య్రాన్ని , వాటి ఫలాలు నిరుపేదలకు అందినప్పుడే నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లు భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. నవరత్నాల ద్వారాపథకాలను అర్హులైన నిరుపేదలకు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్షుమ్మ, సింగరయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ రఫీక్‌పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు.

- ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జి.శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ ఇక్బాల్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.
- పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు లైబ్రేరియన్ జింకా శేఖర్ ఆధ్వర్యంలో మిఠాయిలను పంపిణీ చేశారు.
- స్థానిక తాడిపత్రి రహదారిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమసమాజ సమితి అధ్యక్షుడు వెంకటస్వామి, దేవదానం, మద్రి ప్రకాశం, నూర్‌బాషా, గండికోట బాషా యోహాన్ తదితరులు పాల్గొన్నారు.
- పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని శ్రీ గౌతమ్ హైస్కూల్ ఆధ్వర్యంలో 120 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాలుగు రోడ్ల కూడలిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

- ఎర్రగుంట్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతోపాటు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు.
- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వరరావు త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. డిప్యూటీ తహసీల్దార్ పీవీ రమణారెడ్డి, వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
- ఎంపీడీవో కార్యాలయంలో ఏఓ త్రిమూర్తిరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- ఎర్రగుంట్ల పట్టణం, మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఎస్‌ఈబీ కార్యాలయంలో సీఐ సురేష్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రామాంజనేయరెడ్డి జెండాను ఎగుర వేశారు. ఎర్రగుంట్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఈశ్వరయ్య, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సంజీవరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.
- మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్ పూల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జెక్కు చెన్నక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.
- ఆర్టీపీపీలోని పరిపాలన విభాగంలో ఆర్టీపీపీ సీఈ నాగరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు.

పెద్దముడియం : మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తన స్వగ్రామమైన గుండ్లకుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామక్రిష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు.